



శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు : 10

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్
# నియమాలు






"పండించేది వాడు.. పరిహారం మింగేది వీడు - కౌలు వ్యవస్థలో కుళ్లిపోయిన న్యాయం"

"కౌలు రైతు పుట్టుక అప్పులో.. చావు ఉరిలో.. మధ్యలో పథకాల ఎండమావి"

"అన్నం పెట్టే దేవుడికి గుర్తింపు లేదు.. దండుకునే దయ్యాలకు పట్టాభిషేకం - కౌలు రైతు కథ"



తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న కౌలు రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తున్నది వీరే అయినా, ప్రభుత్వ పథకాలు, మద్దతు వ్యవస్థలు మాత్రం కేవలం పట్టాదారులకే పరిమితం కావడంతో దారుణమైన ఆర్థిక నష్టాలను. చవిచూస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కౌలు రైతులుఉన్నట్లు అంచనా.



# అభివృద్ధిలో దూసుకుపోతున్న మెదక్

ఇందిరమ్మ ఇంటి కల సాకారం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం 20, 21వ వార్డుల్లో కొత్త బోర్ల ప్రారంభం ప్రజల అవసరాలే అభివృద్ధికి కొలమానం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- పేద కుటుంబాలకు ప్రభుత్వ చేయూత



**అందోల్, జూన్ 11 (ప్రజాజ్యోతి):** పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందోల్-జోగిపేట పురపాలక సంఘం పరిధిలో 41 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, 13 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వివాహాల సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, 1వ వార్డు కౌన్సిలర్ అరుణ్ కుమార్, 2వ వార్డు కౌన్సిలర్ కోశికె రాజశేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ అరుణ కుమారి, 8వ వార్డు కౌన్సిలర్ నాగరత్నం గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఏఈ శ్రీకాంత్, టీఎంసీ బిక్షపతి గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ మహిళాయోజన

సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్, హస్బి పూర్ణిమ



**జహీరాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** నిర్వాహకులు విశ్వ మాంగళ్య మహాసభ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ హస్బి పూర్ణిమ ఆధ్వర్యం లో గురువారం ఏకాదశి శుభ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర కాలనీ హనుమాన్ మందిరంలో ఆత్మ నిర్భర్ మహిళలు అందరి సమక్షంలో వేమారెడ్డి కాలనీ మహీంద్రా కాలనీ భారత్ నగర్ మహిళలు పస్తాపూర్ మహిళలందరిచే స్థానిక హనుమాన్ మందిరంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అంకితభావంతో 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ పేరు హస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు హనుమాన్ చాలీసా పారాయణం విష్ణు సహస్రనామాలు భగవద్గీత పట్టణం లలితా సహస్రనామ పారాయణం ఆత్మనిర్భర్ మహిళలందరికీ చేయించడం జరిగింది. దేశం సుభిక్షంగా ఉండాలని హస్బి పూర్ణిమ మాట్లాడుతూ మన భారత దేశ ప్రధాని మోదీ ఉన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉంటున్నారని చిన్న చీమ కూడా కుట్టకుండా దశాబ్దాల కొన్ని వందలు పెండింగ్ లో ఉన్న అయోధ్య రామ మందిరం జాతికి అంకితం చేసి మనందరికీ శ్రీరామ ఆశీస్సులు అందించిన మన భారత దేశ ప్రధాని కి మొదట నా యొక్క ప్రాణా మాలు తెలియజేస్తున్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 సంవత్సరాల పాలన లో దేశం మళ్ళీ రంగాలు అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలు పారిశ్రామిక పట్టణ ప్రగతికి పలు అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సహకరిస్తున్న తెలంగాణకు కొన్ని కోట్ల రూపాయలను విడుదల చేసి తెలంగాణ ప్రజల అంకితం చేసిన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## తహసీల్దార్‌కు సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 11:** నారాయణఖేడ్ ఇంచార్జ్ తహసీల్దార్ రాజు పాటిల్‌ను బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ మాధవ రెడ్డిని శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడంలో తహసీ ల్దార్ రాజు పాటిల్ కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమ స్యల పరిష్కారంలో అధికారులు మరింత చురుకుగా పనిచేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



పార్టీ నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు కుమ్మరి పరమేష్, పట్టణ అధ్యక్షుడు బాదల్‌గాం నగేష్, సర్పంచ్ సత్యాగామ వెంకటేష్‌తో పాటు నాయకులు గోపాల్, రాజు, మచెందర్, పల్లె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతతోనే మానవ సంక్షేమం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ నిపుణులతో ముఖాముఖి ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సులువుగా అందుకోవచ్చని బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే పేర్కొన్నారు. కళాశాలలో జరుగుతున్న అంతర్జాతీయ వామ్స్-2026 సదస్సు రెండో రోజు కార్యక్రమాలు గురువారం విజయవంతంగా జరిగాయి. సదస్సు జనరల్ చైర్ డా సంజీవరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సదస్సులో భాగంగా అమెరికా, కెనడా నిపుణులు ప్రొఫెసర్ ఫిల్ వెనిజియా, డా.సుధాకర్ కె.రావు మానవ సంక్షేమానికి సాంకేతికతపై ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికతపై అవగాహన కల్పించారు. ధ్రువ స్పేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపగ్రహాల ప్రత్యక్ష ట్రాకింగ్ విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం ప్రతిభ చాటిన వారికి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.లక్ష్మీప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీబీపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలలో బడిబాట కార్యక్రమం నిర్వహణ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి.బృందం



**కల్హే ర్ , 11 జూన్:** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని బీబీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం మండలంలోని బిబిపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని , తుకారాం, జెంలా తండాల్లో ఇంటింటికీ తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వారు తల్లిదండ్రులకి ప్రభుత్వ పాఠశాలల్లో అందే నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతుల ప్రవేశక్రమం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్‌లు మరియు మధ్యాహ్న భోజన పథకంపై వివరంగా తెలియజేశారు. పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు సతీష్, మల్లేశం కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు గ్రామ ప్రజల నుంచి పాఠశాల కార్యక్రమాలను మరింతగా ప్రచారం చేయాలని, పిల్లల రిజిస్ట్రేషన్ పెంచాలని కోరారు. స్థానికులు ఈ సూచనలను స్వాగతించగా, నిర్లక్ష్యంగా వుండే పిల్లల్ని పాఠశా లకు చేరవేయడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపించారు.

# హుగ్గెల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం





పాల్గొన్న గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

**జహీరాబాద్,జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను గుర్తించి ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు మళ్ళీ పాఠశాలకు వచ్చే విధంగా ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫామ్, మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం, ఉచిత పెన్ను, పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు కాక అదనంగా పలు సౌకర్యాలను పేద విద్యార్థులకు కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బడిబాట - విద్యాబాట, ప్రతి పిల్లవాడు బడికి రావాలి, విద్యా హక్కు -- ప్రతి ఒక్కరి హక్కు, ప్రభుత్వ బడి -- పిల్లల భవిష్యత్తు మేలని విద్యార్థుల తల్లిదండ్రు లకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థుల పేరెంట్స్ కు ప్రభుత్వ పాఠశాలలో పంపిస్తున్న సౌకర్యాలు వివరించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను పంపే విధంగా అవగాహన చేసి పలువురు విద్యార్థు లను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా పేరెంట్స్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతి నిధులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతశీగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం





**జహీరాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ సున్నిత శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కొనసాగింది. ఉపాధ్యాయులు గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళుచున్న విద్యార్థుల వివరాలు సేకరించి వారి ఇండ్లకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ సర్పంచ్ తో సహా ఉపాధ్యాయులు కలవడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఉపాధ్యా యులు మన ఊరు - మనబడి అనే నినాదం తో ముందుకు సాగుతూ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల గొప్ప తనం గురించి వివరించారు. తదుపరి గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ-మనబడిలో ౹తీఖఱఅవస మరియు 20 నుండి 25 సంవత్సరాలకు పైబడి విద్య బోధనలో అపారమైన అనుభవము కలిగిన ఉపాధ్యా యులు ఉన్నారని అన్నారు. మన ఊరు బడిలో విద్యార్థుల విద్యాబోధనకు ఆహ్లాద కరమైన తరగతి గదులు, విశాలమైన మైదానం, పచ్చని చెట్లతో నిండి ఉన్న మన బడి అని, ప్రైవేటు పాఠశాలలకు పంపే విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వీటితోపాటు ఉచిత విద్య బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు. మనబడిలో రుచికరమైన మధ్యాహ్నా భోజనం తో పాటుప్రతి సంవత్సరం రెండు జతల ఏకరూప దుస్తులను విద్యార్థులకు ఇస్తున్నా మని అన్నారు. తదుపరి ఉపాధ్యాయులు మాట్లాడుతూ- ప్రతి నెల విద్యా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రుల ముందు ఉంచి చర్చిస్తున్నా మని అన్నారు. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పాఠశాల విద్య సంచాలకుల ఆదేశాలను సారంగా ప్రతినెల మూడవ శనివారం నాడు నో బ్యాగ్ డే కూడా నిర్వ హిస్తున్నామని అన్నారు. నో బ్యాగ్ డే రోజున ప్రతినెల ఒక ఈవెంట్ నిర్వహిస్తున్నా మని అన్నారు. అందులో క్విజ్ పోటీలు, చిత్రలేఖ నము, వ్యాసరచన పోటీలు, పదాలతో అంతాక్షరి, మట్టితో బొమ్మలు చేయడం, పాఠ్యాంశాల ఆధారంగా డ్రామాలు మరియు ఆటలు- పాటలు ఉంటాయన్నారు. ప్రైవేటు బడి వద్దు - ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో గ్రామ వీధులలో ర్యాలీలు నిర్వహిస్తూ గ్రామం నుండి బయటికి వెళ్లే విద్యార్థులను బడిలో చేర్పించుకుంటున్నా మని అన్నారు. అలాగే మన పిల్లలను మన బడిలో చేర్పించి మన ఊరు బడిని అభివృద్ధి చేసుకుందామని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సున్నిత శ్రీనివాస్ తోపాటు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లాలయ్య సహా ఉపాధ్యాయులు ఏం గోపాల్, మై బలి, ఏ సురేష్ బాబు, ఎన్ నర్సింలు, సంజీవ్ కుమార్, లక్ష్మీనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

అటవీ క్షేత్రాధికారిని దివ్య

అర్బన్ పార్క్‌లో వనదర్శిని




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక అటవీ అర్బన్ పార్క్‌లో వనదర్శిని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాలను వివరిస్తూ, ప్లాస్టిక్ నివారణకు నడుం బిగించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సిద్ధిరామ్ సింగ్, సెక్షన్ అధికారులు సాయిరాం, రాజమణి, శ్రీధర్, బీట్ అధికారులు, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సురేష్, కుంపు మాస్టర్ స్వామి, అర్బన్ పార్క్ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కల్హేరు మండలం లోని , దేవునిపల్లి గ్రామ లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన

సోషల్అడిటర్ వి ఆర్ పి నర్సింలు



**కల్హే రు. 11.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హార్ మండలం దేవునిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ (మాహాత్మా గాంధీ జోలు హామీ) పనుల స్థలాన్ని సోషల్అడిటర్ వీఆర్పీ నర్సింలు సమీపంగా వచ్చి పరిశీలించారు. పరిశీలనలో పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి పనుల నాణ్యత, పనిదినచర్య, పనిముట్టులు మరియు వేతన చెల్లింపుల వివరాలు సేకరించారు.

**సోషల్అడిటర్ మాట్లాడుతూ:**

పనుల పరిస్థితులు, భద్రతా చర్యలు, సరఫరా సామగ్రి మరియు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఉపాధి కూలీల వేతన చెల్లింపుల గురించి సంపూర్ణ వివరాలు తీసుకున్నారు; వేతనపు ఆలస్యం, గడువులు లేదా బకాయి లున్నట్లయితే వాటిని గుర్తించారు. కూలీలు ఎదుర్కొం టున్న ఇతర ఫిర్యాదులు (కమిటీ నిర్వహణ, పనుల సూచనలు, పుట్టిన బీమా/సొసైటీ సంబంధిత సమస్యలు మొదలైనవి) తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు..

## కల్చేర్: మహదేవ్పల్లి గ్రామంలో గ్రామ దేవతల



ఉత్సవాల సందర్భంగా రేపు కుస్తీ పోటీలు నిర్వహిస్తామని సర్పంచ్ నాగదర్ లక్ష్మి పోచయ్య తెలిపారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పోటీలు రెండు విడతల్లో నిర్వహించబడతాయి. ఉదయం 7:00 గంటలకు మొదటి రౌండ్ ప్రారంభమవుతుంది, సాయంత్రం 4:00 గంటలకు ఫైనల్స్ జరగనున్నట్లు తెలిపారు. ప్రజలందర్నీ ఉత్సాహంగా పాల్గొనమనుకుంటున్నామని మరియు గురువారం ఉత్సవాలు సాధారణ రీతిలో జరగాలని సర్పంచ్ చెప్పారు.

## 72 పక్షి జాతుల నిలయం.. నర్సాపూర్ వనం

**డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'వన దర్శిని'**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పచ్చని ఒడిలో.. పక్షుల గూడుగా మారిన నర్సాపూర్ వనాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అటవీ క్షేత్రాధికారి దివ్య పేర్కొన్నారు. పెద్ద చింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అటవీ శాఖ సంయుక్తంగా గురువారం 'వన దర్శిని' కార్యక్రమాన్ని నిర్వహించాయి. కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ అధికారి ప్రోగ్రాం అధికారి సురేష్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అటవీ ప్రాంతాన్ని సందర్శించి జీవవైవిధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ.. సుమారు 5వేల ఎకరాల ఈ అడవిలో విద్యార్థులు 72 రకాల పక్షి జాతులను గుర్తించారని, ఈ పరిశోధనకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించిందని తెలిపారు. 'మన చేతుల్లోనే వన సంరక్షణ' ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సాయిరాం, రాజమణి, శ్రీధర్, అధ్యాపకులు ప్రభాకర్, అటవీ, అర్బన్ పార్క్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలకు శ్రీకారం..!





**వైభవంగా ఇష్టలింగ పూజ**

**హాజరైన బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా.శైలేంద్ర బెల్దాలే**

**జహీరాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** భారతీయ సనాతన ధర్మ పరిరక్షణకు వేద పాఠశాలలు ఎంతో అవసరమని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం దేవస్థానంలో ఇప్పటికే వేద పాఠశాలలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గురువారం బీదర్ జిల్లా చౌళి గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఆవరణలో నూతన వేదపాఠశాల నిర్మాణానికి బీదర్ సౌత్ ఎమ్మెల్యే డా.శైలేంద్ర బెల్దాలే చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న మహా మండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ చేపట్టిన ఇష్టలింగ పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శిఖర పూజ, రుద్రయజ్ఞం, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డా.శైలేంద్ర బెల్దాలే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అంద జేశారు. బీదర్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా దత్తగిరి ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో శివశ్రీ సుమంగళ్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# అద్దె గోదాంలో ధాన్యం నిల్వలో...






**– రోజులు గడుస్తున్న కాలే కానీ ధాన్యం**

**– ఇతర మండలాల నుంచే ధాన్యం నిల్వలు చేస్తున్న ప్రైవేటు గోదాంల–**

**– ప్రభుత్వంపై ఎందుకు అసలైన వార్తలు రాయడం లేదంటూ ప్రజా జ్యోతి విలేకరిపై ఓ కారులో వచ్చి మండిపడ్డ వ్యక్తి**



**మనోహరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** అద్దె గోదాంలో ధాన్యం నిల్వ చేస్తూ ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోవడంతో రెండు రోజులుగా లారీ డ్రైవర్లు తిండి తిప్పు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ముప్పిరెడ్డిపల్లి ఓ ప్రైవేట్ గోదాం వద్ద లారీలలో ట్రాక్టర్లలో వరి ధాన్యం నిల్వ ఉంచడానికి తెచ్చి ఇతర మండలాలనుంచి రైతుల పాలిట శాపంగా మారారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక లారీ లోడు కాలి చేయాలంటే రెండు క్వింటాలు తీసివేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారుల నమ్మొద్దని ప్రభుత్వమే చెప్తున్న ప్రభుత్వానికి వడ్లు అమ్మకాలు చేసినా సమయానికి కొనుగోలు చేయక ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందని మాసాయిపేట మండల్ వట్టూరు గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వపై విమర్శలు చేస్తున్నారు. ప్రైవేటు గోదాంలోనూ లారీ లోడు ఖాళీ చేయాలంటే ఒక బస్తా వెనక రైతుల నుంచి పది రూపాయలు తీసుకుని వడ్లు ధాన్యం ఖాళీ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

# హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ సునీత మహిపాల్

**మల్లయ్య కుటుంబానికి రూ.6 వేల ఆర్థిక సాయం**



**అందోలు, జూన్ 11, (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్ మరోసారి ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన బక్క మల్లయ్య (55) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. వెంకట్ రెడ్డితో కలిసి మల్లయ్య నివాసానికి వెళ్లిన సర్పంచ్ సునితా మహిపాల్, మల్లయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అనంతరం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సహాయ కార్యక్రమంలో భాగంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.6 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వెంటనే స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్న సర్పంచ్ చర్యలను గ్రామస్తులు అభినందించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టకాలంలో తోడ్పాటును అందించడం వల్ల ప్రజాప్రతినిధులపై విశ్వాసం మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు

**2026 అమలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**

**మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ స్థానిక సంస్థల**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి:: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**సంగారెడ్డి, (ప్రజా జ్యోతి) జూన్ 11:--** జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు--2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అయ్యే తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. భారీ స్థాయిలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్క్ వేస్ట్ జనరేటర్లుగా గుర్తించి, వారు నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాల అమలును కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.ఎ కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులు, వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను వసూళ్లు, గత సంవత్సరం వసూళ్ల వివరాలపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు--2026ను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన బట్ట సంచులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, పశు సంవర్ధక, వైద్య ఆరోగ్య, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్హేర్: స్థానిక రైతులతో కలిసి ఎనిమిదేళ్లుగా సేవలు అందించిన ఏఈవో కు ఘన వీడ్కోలు.



**కల్హే ర్. 11.జూన్.** ప్రజా జ్యోతి కల్హేర్ మండలం (కృష్ణాపూర్): కృష్ణాపూర్ ఏఈవో కృష్ణవేణి బదిలీ కావడంతో స్థానిక రైతులు బుధవారం "రైతు వేదిక"లో ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కృష్ణవేణి స్థానానికి సాయి (సాయిలు) బాధ్యతలు స్వీకరించారు. కృష్ణవేణి మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా స్థానిక రైతుల సహకారంతో విధులు నిబద్ధంగా నిర్వహించానని, వారి సహాయంతో ఎన్నో సమస్యలకు పరిష్కారం కనియించా అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు అలీ, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన రిశ్వితకు సన్మానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 11:** సాహితి జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రిశ్విత రాష్ట్ర స్థాయిలో స్టేట్ ర్యాంక్ సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచిందని గురువారం కళాశాల యాజమాన్య బృందం, అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సన్మానించింది. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రిశ్వితకు శాలువా కప్పి అభినందనలు తెలియజేసి ఆమె ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ మాట్లాడుతూ.. కష్టపడి చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు తమ విజయానికి కారణమైన గురువులు, తల్లిదండ్రులను ఎప్పటికీ మరిచిపోకూడదని, అదే నిజమైన క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. రిశ్విత సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ వల్లే ఈ విజయాన్ని అందుకుందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు భీమనపల్లి కిషన్, నరేష్ కుమార్ చారి, అనిల్ కుమార్, అధ్యాపకులు బాల్‌రాజ్, మాణిక్ ప్రభు, ప్రతాప్, గణపతి, విట్టల్, వేణుమాధవ్, స్రవంతి, సుష్మ, నీరజతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖేడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 11:** 2026-27 సంవత్సరానికి గాను నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్, కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా పాండు రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన కార్య వర్గం ఆధ్వర్యంలో వివిధ సామా జిక సేవా కార్యక్రమాలను నిర్వ హిం చనున్నట్లు సభ్యులు తెలి పారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్య క్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, రీజన్ చైర్మన్ రాజ్‌కుమార్, రీజి యన్ సెక్రటరీ చంద్రశేఖర్, జోన్ చైర్మన్ వెంకట్రావుతో పాటు క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాయి సంగమేశ్వర్ మాట్లా డుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమాజ సేవ కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి

# చారిత్రాత్మక పరిపాలనకు బీజేపీ కృతజ్ఞతలు





ప్రెస్ నోట్

**రామాయంపేట, జూన్ 10:** దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, అభివృద్ధి మరియు సంక్షేమ పాలనతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్న భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు దేశ ప్రధానమంత్రులలో అత్యధిక కాలం పాటు పదవిలో కొనసాగిన నాయకుల జాబితాలో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించి 4,399 రోజుల పరిపాలన పూర్తి చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నరేంద్ర మోడీ గారు గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తూ అనేక సంస్కరణలు చేపట్టారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జన్ ధన్ యోజన, అటల్ బీమా పథకం, ఉజ్వల యోజన ద్వారా పేద మహిళలకు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సదుపాయాలు, సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సాహం, పేదల గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, దేశవ్యాప్తంగా విద్యుత్ సౌకర్యాల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణం, పేద పిల్లలకు ఉచిత టీకాలు, జీఎస్టీ అమలు, ఆర్టికల్ 370 రద్దు వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని తెలిపారు. దేశంలోని చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా "సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ -- సబ్ కా ప్రయాస్" అనే సిద్ధాంతంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా ప్రధానమంత్రి మోడీ గారి నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య, యాదగిరి, దంతపల్లి సర్పంచ్ బాలరాజ్, రాయిలాపూర్ ఉప సర్పంచ్ ప్రశాంత్, రామాయంపేట పట్టణ కౌన్సిలర్ శంకర్ గౌడ్, ప్రెసిడెంట్ కన్నయ్య, నాగరాజు, అనిల్, ఓబీసీ మోర్చా నాయకులు రాజేంద్ర ప్రసాద్, చింతల శేఖర్, మండల మాజీ అధ్యక్షుడు దయానంద రెడ్డి, రామాయంపేట పట్టణ మాజీ అధ్యక్షులు భానుచందర్, యువజన నాయకుడు మరుకు వెంకటి, సీనియర్ నాయకులు దోమకొండ రాములు, నందిగామ నవీన్, బీసీ కాలనీ నాయకుడు అరుణ్, యాదగిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సాదుల నాగరాజు, సోషల్ మీడియా మండల నాయకుడు శేఖర్, అక్కన్నపేట రాగి అనిల్ కుమార్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జై హింద్ -- జై భారత్ భారతీయ జనతా పార్టీ

# సామాన్యుల నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## భూముల విలువల పెంపుపై నామ రవికిరణ్ ధ్వజం



**జహీరాబాద్ జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పెంచిన భూముల ప్రభుత్వ విలువలపై బీఆర్ఎస్ నేత నామ రవికిరణ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి శాస్త్రీయత లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భూముల విలువలను విపరీతంగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్ ప్రాంతంలో (సర్వే నెంబర్ 173,174) గతంలో గజం మార్కెట్ విలువ రూ. 10,000 ఉంటే, దాన్ని ప్రభుత్వం ఏకంగా రూ. 40,000లకు పెంచడం అన్యాయ మని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని నాల్ సాబ్ మొహల్లా, మార్కండేశ్వర్, హనుమాన్ వీధి, ఖాన్ మొహల్లా ప్రాంతంలో గతంలో గజం విలువ 4100 ఉంటే ప్రస్తుతం 16,200 రూపాయలు పెంచారు. రాచన్నపేట్ ప్రాంతం లో ఉదాహరణకు 200 గజాల స్థలం కొనుగోలు చేయాలంటే, పెరిగిన విలువల ప్రకారం ఏకంగా రూ. 80 లక్షలు వైట్ మనీగా చట్టబద్ధమైన ఆదాయం చూపించాల్సి రావడం మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వివరించారు. ఒకవైపు పట్టణాల్లో రేట్లు అడ్డగోలుగా పెంచిన ప్రభుత్వం, రైతుల భూములకు మాత్రం ఆశించిన స్థాయిలో రేట్లు పెంచలేదని రవికిరణ్ ఆరోపించారు. భవిష్యత్తులో భూసేకరణ చేపడితే రైతులకు భారీగా నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశ్యం తోనే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహ రించిందని ఆయన విమర్శించారు. కేవలం అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే కాకుండా, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో సైతం నిబంధ నలకు విరుద్ధంగా రేట్లు పెంచడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వం కేవలం ఆదాయమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకో కుండా, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అడ్డగోలుగా పెంచిన భూముల మార్కెట్ విలువలను తక్షణమే తగ్గించి, సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలని నామ రవికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నరేష్ రెడ్డి, వడ్డే శేఖర్, ఏక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 20న జాతీయ లోక్ అదాలత్.

**సంగారెడ్డి కోర్టులో న్యాయవాదులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమావేశం.కేసులను రాజీ చేసుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని కక్షిదారులకు పిలుపు.**







**సంగారెడ్డి (ప్రజా జ్యోతి):** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు.. సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో జిల్లా కోర్టులో కీలక సమావేశం జరిగింది. ఈ నెల 20వ తేదీన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర న్యాయవాదులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల మధ్య ఉన్న చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులను ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. క్షణికావేశంలో చేసుకున్న చిన్న చిన్న తగాదాల వల్ల కేసులు నమోదై.. కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. లోక్ అదాలత్ వేదికగా కేసులను రాజీ చేసుకుని, ఇరుపక్షాల వారు సామరస్యంగా, స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని కోరారు. ?న్యాయవాదులందరూ కక్షిదారులకు అవగాహన కల్పించి, ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రమాద బాధిత కక్షిదారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం అందేలా చొరవ చూపి, కేసులు పరిష్కరించాలని న్యాయవాదులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్రతో పాటు.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి. అశోక్, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "భూమి లేని పాపం.. కౌలు చేసిన నేరం శిక్ష మాత్రం ఉరి"

**"పండించేది వాడు.. పరిహారం మింగేది వీడు - కౌలు వ్యవస్థలో కుళ్లిపోయిన న్యాయం"**

**"కౌలు రైతు పుట్టుక అప్పులో.. చావు ఉరిలో.. మధ్యలో పథకాల ఎండమావి"**

**"అన్నం పెట్టే దేవుడికి గుర్తింపు లేదు.. దండుకునే**






**అల్లాదుర్గం జూన్ 11 (ప్రజాజ్యోతి)** తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న కౌలు రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తున్నది వీరే అయినా, ప్రభుత్వ పథకాలు, మద్దతు వ్యవస్థలు మాత్రం కేవలం పట్టాదారులకే పరిమితం కావడంతో దారుణమైన ఆర్థిక నష్టాలను. చవిచూస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కౌలు రైతులుఉన్నట్లు అంచనా. రాష్ట్ర వ్యవసాయ విస్తీర్ణంలో 40% పైగా వీరే సాగు చేస్తున్నారు. అయినా వీరికి అధికారికంగా 'రైతు' అనే గుర్తింపే లేదు. యాప్‌లో భూమి యజమాని పేరు ఉంటుంది కానీ, చెమట చిందించి పంట పండించే కౌలు రైతు పేరు ఉండదు. వానలు పడక పంట ఎండిపోతే నష్టపరిహారం ఆ పట్టాదారు ఖాతాలో పడుతుంది. నేను మాత్రం చేసిన అప్పులకు వడ్డీ కడుతూరైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పంటల బీమా, యూరియా సబ్సిడీ, ఉచిత విద్యుత్.. ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం లబ్ధి పట్టాదారులకే చేరుతోంది. కౌలు రైతు మాత్రం అన్నింటికీ దూరంగా ఉంటున్నాడు."బ్యాంకులు పట్టా లేకుండా రుణం ఇవ్వవు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర 24% నుంచి 36% వడ్డీకి అప్పు తెచ్చి పెట్టుబడి. పెడుతున్నాం. పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర ఉండదు. తెగుళ్లు, వర్షాభావంతో పంట నష్టపోతే పరిహారం దక్కదు. చివరికి అప్పులపాలై ఆత్మహత్యే శరణ్యం అనిపిస్తోంది". పంట చేతికొచ్చిన తర్వాత కూడా కౌలు రైతుకు కష్టాలు తప్పవు. మార్కెట్ యార్డుల్లో, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్మాలంటే భూమి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కావాలి.కౌలు రైతుల ప్రధాన డిమాండ్ ఒక్కటే - 'కౌలు రైతు గుర్తింపు కార్డు'. "మాకు పట్టాదారుల హక్కులు వద్దు. భూమి మీద హక్కు అడగడం లేదు. మేము సాగు చేస్తున్నామని ప్రభుత్వం గుర్తిస్తే చాలు. ఆ ఒక్క కార్డు ఉంటే బ్యాంకు రుణం వస్తుంది, పంట బీమా వర్తిస్తుంది, కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చు, నష్టపరిహారం నేరుగా మా ఖాతాలో పడుతుంది" అని 2023లో కౌలు రైతుల గుర్తింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి సర్వే చేయించింది.రాష్ట్రవ్యాప్తంగా 14.8 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు తేలింది. కానీ రెండేళ్లు గడిచినా ఆ సర్వే నివేదిక అటకెక్కింది. గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. "కమిటీలు వేయడం, సర్వేలు చేయడం వరకే. అమలుకు వచ్చేసరికి భూ యజమానుల ఒత్తిడికి తలొగ్గుతున్నారు. కౌలు రైతుకు గుర్తింపు ఇస్తే భవిష్యత్తులో భూమిపై హక్కు అడుగుతారని పట్టాదారులు భయపడుతున్నారు.



ఆ భయంతోనే ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది". ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో కూడా 'పంట సాగుదారు హక్కుల చట్టం' తీసుకురావాలి. 11 నెలలకు మించకుండా కౌలు ఒప్పందం చేసుకునేలా, ఎటువంటి భూ హక్కులు సంక్రమించకుండా చట్టబద్ధత క ల్పించాలి. భూమి యజమా ని, కౌలు రైతు ఇద్దరి ఆధార్‌తో లింక్ చేసి 'ధరణి' పోర్టల్‌లో కౌలు ఎంట్రీ ఆప్షన్ ఇవ్వాలి. దీనివల్ల పథకాలు నేరుగా కౌలు రైతుకు చేరతాయి. గుర్తింపు కార్డు ఉన్న కౌలు రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించాలి. "రాష్ట్రంలో పట్టాదారుల్లో 60% మంది వృద్ధులు లేదా ఉద్యోగాలు, వ్యాపారాల కోసం పట్టణాలకు వలస వెళ్లినవారు. వారి భూముల్ని కౌలుకు తీసుకుని సాగు చేసేది కౌలు రైతులే. వీరిని ఆదుకోకపోతే రేపు తిండి గింజల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తుంది. కౌలు రైతు బతికితేనే వ్యవసాయం బతుకుతుంది". ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి, అన్ని పథకాలు వర్తింపజేస్తేనే తెలంగాణ వ్యవసాయం సస్యశ్యామలం అవుతుందని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

# అంకితభావంతో పనిచేసే అధికారుల సేవలు ఎనలేనివి







బదిలీ పై వెళ్తున్న నీటి పారుదల శాఖ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలో ఇరిగేషన్ అధికారుల చెరగని ముద్ర టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్




**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 11:** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అంకితభావంతో పనిచేసే అధికారుల సేవలు ఎనలేనివని జిల్లా అదన పు కలెక్టర్ నగేష్ కొనియాడారు. జిల్లా నీటిపారుదల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసే ఉద్యోగులు వివిధ జిల్లాలకు బదిలీ అయ్యారు. గురు వారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆత్మీయ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఉద్యోగులను పూలమాల, శాలువా మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే నీటిపారుదల శాఖలో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రైతుల భూ సమస్యలను నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖల ఉమ్మడి పర్యవేక్షణ చేసి సమన్వయంతో పరిష్కరిస్తున్నామన్నారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన అధికారులు మెదక్ జిల్లా నీటిపారుదల శాఖలో చెరగని ముద్రవేశారని వారి సేవలను అభినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో విశిష్ట సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఇరిగేషన్ ఉద్యోగుల సేవలను కొనియాడారు. అధికారులు రైతులకు అందించిన విశిష్ట సేవలను, వారి పనితీరును ఉన్నతాధికారులు, సహోద్యోగులు ప్రసంగాల ద్వారా గుర్తు చేశారు. బదిలీ పై వెళ్తున్న ఉద్యోగులు వారు పనిచేసిన కాలంలో ఎదురైన అనుభవాలను, సహోద్యోగులతో ఉన్న బంధాన్ని పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ రఘునాథ్ రావు, ఈ ఈ లు శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి, టీంకుడే, రిటైర్డ్ ఎసి యేసయ్య, డి ఈ లు శివ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, వత్సల, రమాదేవి, కరుణ, హిమబిందు, ధర్మ కుమార్, ఏ ఈ ఈ లు మమత, ప్రదీప్ రెడ్డి, అనురాధ, విజయ్, విక్రమ్, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ హర్ష, ప్రేమ్ చందర్, వెంకటేష్, సతీష్, శ్రీహరి గౌడ్, కుశాల్, నికిత, యామిని, శ్రీనిధి, సంతోష్, గంగ కృష్ణ, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు ఛేదన

**గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్**

**పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం**

మల్కాజిగిరి : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్, సజీవ తూటాలు, కత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెం. 479/2026 కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. మృతురాలు ధమరా నిశారాణి (35) కాగా, ప్రధాన నిందితుడు ఆమె భర్త ధమరా అరుణ్ కుమార్ (48). అతడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మరో నిందితుడు హర్దిందర్ సింగ్ అలియాస్ హర్భజన్ సింగ్ పరారీలో ఉండగా, మిర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.దాంపత్య విభేదాలే హత్యకు కారణం పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, అరుణ్ కుమార్ మొదట నిశారాణి అక్కను వివాహం చేసుకున్నాడు. అనంతరం నిశారాణిని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య నిశారాణి ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్ కుమార్ తరచూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ వేధింపుల కారణంగా నిశారాణి పలుమార్లు మెదక్ జిల్లా నర్సాపూర్లోని తన బంధువుల వద్ద ఆశ్రయం పొందినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల దాంపత్య కలహాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, జూన్ 10న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో మారుతి నగర్లోని తన నివాసంలోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

**గతంలోనూ తుపాకీ కేసులో నిందితుడు**

అరుణ్ కుమార్ గతంలో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.134/2026లో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలింది.

---

### కన్సాన్‌పల్లి -- గడిపెద్దాపూర్ పెద్ద

# చెరువు వివాదం: సయోధ్య కుదిరేనా

**మూడు దశాబ్దాల సమస్యకు చర్చలతో ముగింపు దొరుకుతుందా..**

**లేక కోర్టు తీర్పే అంతిమమా**

**అందోలు, జూన్ 11, (ప్రజాజ్యోతి)** అందోలు మండలంలోని కన్సాన్‌పల్లి, అల్లాదుర్గం మండ లంలోని గడిపెద్దాపూర్ గ్రామాల మత్స్యకారుల మధ్య పెద్ద చెరువు ఫిషింగ్ రైట్స్ వివాదం మరో కీలక మలుపు తిరిగింది. దాదాపు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించేందుకు అధి కారులు చేసిన ప్రయత్నాలు ప్రస్తుతం ప్రతిష్ఠం భనలో పడినట్లు కనిపిస్తు న్నాయి. పోలీసు శాఖ సూచనల మేరకు సంగా రెడ్డి, మెదక్ జిల్లాల మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో గురువారం మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయం లో ఇరు గ్రామాల ప్రతినిధులతో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. అయితే సమావేశంలో ఇరు వర్గాల అభిప్రాయాలు మరోసారి విభిన్నంగా వ్యక్తమవడంతో వివాదానికి తక్షణ పరిష్కారం కనిపించలేదు.

**కన్సాన్‌పల్లి మత్స్యకారుల రాజీ ప్రతిపాదన**

స్కిల్ టెస్ట్‌లో అర్హత సాధించిన 33 మంది కన్సాన్‌పల్లి మత్స్యకారులను గడిపెద్దాపూర్ మత్స్య సహకార సంఘంలో సభ్యులు గా చేర్చుకోవాలని ప్రభుత్వం, మత్స్యశాఖ అధికారులు గతం లోనే ఆదేశాలు జారీ చేశారు. జీవో-74 నిబంధనల ప్రకారం అర్హు లైన మత్స్యకారులకు సభ్యత్వం కల్పించాల్సిన బాధ్యత సంఘంపై ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సమావేశంలో కన్సాన్‌పల్లి మత్స్యకా రులు కీలక ప్రతిపాదన చేశారు. ముందుగా అర్హత సాధిం చిన 33 మందిని సంఘంలో చేర్చుకుంటే, ఈ ఏడాది చేపల వేటను గడిపెద్దా పూర్ మత్స్యకారులు నిర్వహించుకోవడానికి తమకు ఎటు వంటి అభ్యంతరం లేదని ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని, సభ్యత్వం లభిస్తే మరో ఏడా ది ఫలా లు పొందకపోయినా ఓపిక పడతామని తెలిపారు.

**గడిపెద్దాపూర్ మత్స్యకారుల స్పష్టమైన నిరాకరణ**

అయితే గడిపెద్దాపూర్ మత్స్యకారులు మాత్రం తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని సమావేశంలోనే తేల్చి చెప్పారు. తమ సం ఘంలో కొత్త సభ్యులను చేర్చుకునే ఉద్దేశం లేదని, వివాదాన్ని కోర్టు ద్వారానే తేల్చుకుంటామని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ అంశంపై గతంలో కూడా అధికారులు పలుమార్లు చర్చలు జరిపి నప్పటికీ, సభ్యత్వం విషయంలో గడిపెద్దాపూర్ సంఘం వెనక్కి తగ్గక పోవడం వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తోంది.




**జీవో-74 అమలు కాకపోతే సంఘానికే ముప్పు**

సమావేశంలో అధికారులు జీవో-74 నిబంధనలను మరోసారి వివరించారు. అర్హత సాధించిన మత్స్యకారులను సభ్యులుగా చేర్చుకో కుండా నిరాకరించడం ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధమని పేర్కొ న్నారు. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ సభ్యత్వం ఇవ్వక పోతే పరిస్థితి తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైతే పెద్ద చెరువుపై ఉన్న ఫిషింగ్ రైట్స్‌ను ప్రభుత్వం రద్దు చేసి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని కూడా స్పష్టం చేసినట్లు సమాచారం.

**మొండి పట్టుదలతో ఇరు గ్రామాలకూ నష్టమా?**

ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే, సభ్యత్వం అంశంలో రాజీకి గడి పెద్దాపూర్ సంఘం సిద్ధంగా లేకపోవడం వల్ల సమస్య మరింత సంక్లి ష్టంగా మారింది. ఒకవేళ ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులను చేర్చుకోకపోతే సంఘంపై చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడ వచ్చు. అలాంటి సందర్భంలో పెద్ద చెరువుపై హక్కులను ఇరు గ్రా మాల మత్స్యకారులు కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు భావి స్తున్నారు. అంటే ఇప్పటి వరకు ఒక గ్రామం--మరో గ్రామం మధ్య సాగిన పోరాటం, చివరకు ఇరు గ్రామాల మత్స్యకారులకూ నష్టాన్ని మిగిల్చే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కోర్టు విచారణల తర్వాతే తదుపరి నిర్ణయం**

ఈ నెల 12, 16 తేదీల్లో కోర్టులో జరగనున్న విచారణలు ఈ వివాద భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఉంది. కోర్టు అభిప్రాయాలు, ప్రభుత్వ నిబంధనలు, అధికారుల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. ప్రశ్న మాత్రం అదే... మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం లభిస్తుందా? లేక కోర్టు తీర్పే అంతిమంగా మారు తుందా. ఈ ప్రశ్నకు సమాధానం రానున్న రోజుల్లో తేల నుంది.

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు రద్దుకు ప్రధాని స్థాయిలో కుట్ర అవసరమా..




**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సాదాసీదాగా ఉండే నటరాజన్ ను రాహుల్ గాంధీ రాజ్యసభకు ఎంపిక చేస్తే.. బీజేపీ ఒక్క సీటు కోసంఇంత దిగజారడం అవసరమా.. 12 ఏండ్ల బీజేపీ పాలనలో కుట్రలు..కుతంత్రాలు తప్పితే..ప్రజల పాలన ఎక్కడ లేని కేసును చూపించి దొంగతనం చేసింది బీజేపీ . బురద జల్లుతుంది కాంగ్రెస్ పార్టీ... తెలంగాణ ప్రభుత్వం పైనా. తన దొంగతనం బయట పడకుండా బీజేపీ కోవర్ట్ డ్రామాలు తన తప్పు బయట పడకుండా డ్రామాలు వేస్తుంది బీజేపీ కాంగ్రెస్ లో కోవర్టులు ఉంటే తొడ్కల్ తీస్తాం బీజేపీ ట్రాప్ లో ఎవరూ పడకండి బీజేపీ గలీజ్ రాజకీయాలు చేస్తోంది. ప్రధానమంత్రి గా 12 ఏండ్లుగా ప్రభుత్వం లో ఉంటూ గలీజ్ రాజకీయాలు చేస్తోంది. మీనాక్షి నటరాజన్ ను ఉద్దేశపూర్వకంగా బీజేపీ అట్టుకుంది. మధ్యప్రదేశ్ లో మూడో రాజ్యసభ సీట్ కోసం దిగజారుడు రాజకీయాలు చేసింది. సదా సీదా మహిళ నేత. మీనాక్షి నటరాజన్ మీనాక్షి లాంటి హిళలను బిజెపి అడ్డుకోవడం దౌర్భాగ్యం. ఎన్నికల కమిషన్ను వాడుకొని కాంగ్రెస్ రాజ్యసభ ను అడ్డుకుంది. ప్రధాని మోదికి నటరాజన్ ను అడ్డుకోవడంతో ఎం అవసారం ప్రైవేట్ ఫిర్యాదు లో ఎం ఉందొ లేదో తెలీదు. చిన్న కేస్ సాకుతో రిజక్టు చేస్తారా.. కామ ఫుల్ స్టాప్ లు కూడా చూసి ఎలెక్షన్ కమిషన్ చూసి ఆపేస్తుందా గాంధీ ఐడియాలజీ లో పని చేసే వ్యక్తి మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ చెప్తూనే ఉన్నారు ఓటు చోరీ చేసే గెలుస్తున్నారు. వెస్ట్ బెంగాల్లో అన్ని స్థానాల గెలుపు మీతో సాధ్యమా! అధికారం తో ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని రాష్ట్రాలను కబ్జా చేస్తోంది. ఎన్నికల కమీషన్ సిస్టం ను బీజేపీకి బ్రేక్ చేస్తోంది. గలీజ్ రాజకీయాలు కాంగ్రెస్ కి ఎం అవసరం12 ఏండ్లు ప్రధాని గా మోడీ అధికారంలో ఉన్నారు. కుట్రలు..కుతంత్రాల పాలనే పరిపాలన లో నీతి లేదు పనికి మాలిన ఇష్యును అడ్డం పెట్టుకుని మీనాక్షి నామినేషన్ తిరస్కరణ చేశారు. మోడీ కార్యాలయం ఇంత దుర్మార్గంగా వ్యవహరించింది. ఒక్క సీటు కోసం ఇంత దిగజారుడు అవసరమా.. సిగ్గు పడాలా.. సిగ్గుపడ్వాల్సిన అంశమా అనేది బీజేపీ నేతలు ఆలోచించుకోండి . అధికారం ఇచ్చింది పరిపాలన చేయండి అనిమిమ్మల్ని నమ్మి మూడో సారి అధికారం ఇచ్చారు. మూడు కోట్ల ఉద్యోగం అన్నారు... నల్లదనం తెచ్చి అకౌంట్ లో వేస్తా అన్నారు అదీ లేదు. 12 ఏండ్లల్లో 24 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు ఏమైంది .. జవాబు ఉందా..బీజేపీ నాయకుల మగతనం...ఇచ్చిన మాట నిలబెట్టుకుని నిరూపించుకోండి. అంతే కానీ...షార్ట్ కట్ లో రాజ్య సభ సభ్యత్వం లాక్కోవడం లో లేదు మీ మగతనం దొంగతనం చేసింది బీజేపీ వాళ్ళు..బురద జల్లేది నటరాజన్ ఎంపీ కాకుండా నీతి మాలిన దొంగ వ్యవస్థ బీజేపీ ఆ బురద తెలంగాణ కాంగ్రెస్ నేతల మీద బురద జల్లుతుంది. మీరు చేసిన పని కూడా మీరు చెప్పుకోలేని పరిస్థితి హరీష్ రావు..ప్రతిపక్ష నాయకుడు కాబట్టి ఏదో ఒకటి మాట్లాడుతున్నాడు హరీష్ మా మీద బురద జల్లడం కాదు.. నీతిమాలిన చర్య చేసిన బీజేపీ నీ ఎందుకు ప్రశ్నించడం లేదు మా దగ్గర నాయకులు బయటకు మాట్లాడతారు.. బీజేపీ లో మాట్లాడమని చెప్పండి ప్రాంతీయ పార్టీల్లో ఒక్కడే హీరో బీజేపీ లో ఎవరు మాట్లాడినా అప్పుడే ఖతం అవుతారు. స్వేచ్ఛ ఎక్కువ కాంగ్రెస్ లో.. అందుకే కాంగ్రెస్ అంటారు. ఊహాగానాలకు సమాధానాలు ఉండవు. అనుమానాల మీద రాజకీయం నడవదు బీజేపీ తాను చేసిన దొంగతనం పై చర్చ లేకుండా మా పై బురద జల్లాడు బాధితుల మైన మేము సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. హరీష్ మాటలకు తాడు బొంగరం లేదు ప్రభుత్వం ఉన్నప్పుడు మామ సంకలో ఉన్నాడు. ఇప్పుడు రోడ్ల మీద పడ్డాడు. కాంగ్రెస్ లో కోవర్ట్ లున్నారనే ఆరోపణలపై జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు కోవర్టులు ఉన్నారని బీజేపీ బురద జల్లి....తాను చేసిన దొంగతనం పై చర్చ జరగకుండా చూస్తుంది. ఇక్కడ ఎవరైనా కోవర్టులు ఉంటే తొడ్కలు తీస్తాం. నమోదు కానీ కేసును...ఆధారంగా తీసుకుని నామినేషన్ తిరస్కరించారు

## గంజాయి క్వీన్ మళ్లీ తప్పించుకుంది...

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, అమ్మకాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. భారీ ఆపరేషన్లు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఈగల్ ఫోర్స్ ఏర్పాటైనప్పటి నుంచి ఎన్నో డ్రగ్స్ ముఠాలు, గంజాయి ముఠాల ఆట కట్టించింది. ఈ క్రమంలోనే నీతూ బాయి అనే లేడీ డాన్, గంజాయి క్వీన్ మాత్రం ఎప్పటికప్పుడు పోలీసులకు సవాల్ విసురుతూనే ఉంది. గతంలో కొన్నిసార్లు పోలీసుల నుంచి తప్పించుకు పారిపోయిన నీతూబాయి.. తాజాగా మరోసారి ఈగల్ ఫోర్స్ పంజా నుంచి తప్పించుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పక్కా సమాచారంతో దాడులు చేసిన ఈగల్ ఫోర్స్‌కు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు చిక్కగా.. నీతూబాయి పరారైనట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ కోర్ ఐటీ ప్రాంతమైన నానక్‌రాంగూడలో గంజాయి విక్రయాలు, వినియోగాలపై ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ చేపట్టింది. డ్రగ్ డాన్ నీతూబాయిని పట్టుకోవడమే లక్ష్యంగా ఈగల్ ఫోర్స్ చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఆమె తప్పించుకుంది. ఈగల్ ఫోర్స్ వస్తుందన్న సమాచారం అందుకున్న నీతూబాయి.. అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆమెను పట్టుకోవడం కోసం నానక్‌రాంగూడలో ఈగల్ ఫోర్స్ అణువణువూ గాలింపు చేపట్టింది. ఐటీ ఉద్యోగులు అత్యధికంగా ఉండే నానక్‌రాంగూడ ప్రాంతంలో నీతూబాయి.. భారీ ఎత్తున గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు ఈ తనిఖీల్లో వెల్లడైంది.గంజాయి కొనుగోలు చేసేందుకు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు.. నానక్‌రాంగూడలోని నీతూబాయి ఇంటి ముందు క్యూ కట్టినట్లు ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఒక గంట వ్యవధిలోనే ఏకంగా 50 మంది ఐటీ ఉద్యోగులను పట్టుకున్నట్లు తెలిపింది.

## రోడ్డు విస్తారణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను మంత్రి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానం లో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను పరిశీలించి విద్యుత్ తీగల స్తంభాల తొలగింపు పై సిబ్బంది తో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. తరువాత రహదారి విస్తరణ లో భాగంగా కొండాపూర్ గ్రామ శివారుల్లో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ లో పెండింగ్ లో ఉన్న కల్వర్టులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ 1,2 కింద 163.20 కోట్లు మంజూరు చేసింది .కొత్తపల్లి నుండి సందరగిరి 10 కిమీ రోడ్డు విస్తరణకు ప్యాకేజీ -1 కింద 86 కోట్లు మంజూరు చేసింది. సుదరగిరి నుండి హుస్నాబాద్ కి

## పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన: సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.? కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్'లను సీపీ పరిశీలించి,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ?మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు.?సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఎల్బీసీ కాలువ పనులను పరిశీలించిన మంత్రి కొమటిరెడ్డి

**నల్గొండ :** నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎస్ఎల్బీసీ (ూఒఃఅ) కాలువ లైనింగ్ పనులను ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాలువ ఆధునీకరణ ద్వారా సాగునీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి, మన రైతు సోదరులకు అధిక ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ రంగాభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగమే ధ్యేయంగా మా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.:

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు.పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు.పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని,

# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి







**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 11:** మెదక్ ఖి ల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.. మెదక్ ఖిల్లాపైన ఉన్న గజశాల,దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకు న్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు .అందులో భాగంగా గురువారం ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టా రు.మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లాపై



మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడా రు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**మెదక్ జిల్లా ఉద్యమకారుల సమన్వయ కమిటీ పిలుపు.**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 11:** తెలంగాణ ఎన్జీవోల జిల్లా కార్యాల యంలో బుధవారం రాత్రి మెదక్, హవేలీ ఘనపూర్, వెల్దుర్తి, రామ యంపేట , శంకరంపేట, కొల్చారం, పాపన్నపేట మండలాల్లో పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం జరిగింది. మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమ సమన్వయ నాయకులు బి.కొండల్ రెడ్డి, సడిమెల యాదగిరి, భూపాల్ రెడ్డి జెల్లా సుధాకర్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ నాయకులు మల్లికార్జున గౌడ్, మామిండ్ల అంజనేయులు విద్యార్థి నాయకులు కిరణ్ గౌడ్, రూపేష్,యాదవ్ . టీఎన్జీవో నాయకులు మేడిశెట్టి శ్యామ్ రావు, మనోహర్, శివాజీ, రఘు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ రాధా కిషన్ ,డి.. జీవరత్నం ,కే. బాగయ్య. ఆర్టీసీ నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి, పృథ్వీరాజ్ గౌడ్ .వెల్దుర్తి జేఏసీ నాయకులు వెంకటరమణ, యాదగిరి, రమేష్ గౌడ్, కొల్చారం జెఏసి కన్వీనర్ జగదీష్ చంద్ర ,పాపన్నపేట జేఏసీ కన్వీనర్ దేవయ్య, టిపి టిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు బి ముత్యాలు మరియు సంగయ్య ,టి పి టి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగిరి జర్నలిస్టు సంఘ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి ,నాగరాజు ,శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, సుధాకర్. సీనియర్ న్యాయవాది ఫజల్ అహ్మద్, కిరణ్ గౌడ్. ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మల్లారెడ్డి , చల్ల రవీందర్ ప్రజా సంఘాల నాయకులు భీమరి శ్రీనివాస్, గట్టేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. తెలంగాణ వచ్చి 12 సంవత్సరాలు గడిచిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వారందరినీ గుర్తించాలని డిమాండ్ చేశారు. 1.మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయాలి. 2.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. 3. ఉద్యోగ ,ఉపాధ్యాయ, ఆర్టీసీ కార్మికులను ఉద్యమకారులుగా గుర్తించాలి. 4.జర్నలిస్టులను గుర్తించి తగిన విధంగా న్యాయం చేయాలి. 5. తెలంగాణ ఉద్యమ కాలంలో క్రియాశీలకంగా పాల్గొన్న నిరుద్యోగ యువతీ ,యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి 6. 1969 లో పాల్గొన్న ఉద్యమకారులందరినీ గుర్తించి తగిన న్యాయం చేయాలి.

## గంటల్లోనే ఛేదించిన పోలీసులు

హత్య జరిగిన వెంటనే మల్కాజిగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో జూన్ 11న ఉదయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు,ఒక దేశీయ తయారీ పిస్టల్,మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్,ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ బటన్ నైఫ్,రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులు,ఒక సర్జికల్ బ్లేడ్,ఒక మారుతి బలెనో కారు,ఒక బజాజ్ చేతక్ స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఆధ్వర్యంలో, జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. యెల్లా స్వామి, ఎం. షానూర్ బాబు తదితరుల ప్రత్యేక బృందం సమన్వయంతో కేసును ఛేదించింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల వినియోగం వంటి ఘటనలను వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112కు తెలియజేయాలని మల్కాజిగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అక్రమ తుపాకులు, ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ ఆయుధాల సమాచారం, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికల గురించి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల,

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. గురువారం (జూన్ 11న) ఉదయం ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఫస్టియర్, సెకండియర్ సంబంధించిన సాధారణ (జనరల్), ఒకేషనల్ కోర్సుల ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ఇటీవల జరిగిన సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.80 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ బోర్డు ఈ ఫలితాలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే విడుదల చేసింది. పరీక్షలు రాసిన విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలు చెక్ చేసుకోవాలని సూచించారు. తమ హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవాలి. మార్కుల షీట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీన ప్రారంభమై 28న ముగిశాయి. అయితే కాలేజీలలో ప్రవేశాలు, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని రిజల్ట్స్ త్వరగా విడుదల చేశారు.

## కలెక్టరేట్ ముందు ఏఐవైఎఫ్ ధర్నా

**మేడ్చల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని అదే విధంగా రాష్ట్రంలోని అన్ని శాఖలపై శ్వేత పత్రం విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాల ద్వారా యువతకు భరోసా కల్పించాలని అదే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఎఐఇఐ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు...

## నాచారంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు

**మేడ్చల్:** నరేంద్ర మోదీ భారతదేశంలో అత్యధిక కాలం 4,399 రోజులు నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా చారిత్రక రికార్డు సృష్టించడంతో దేశం మరింత అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ నాచారం లో బీజేపీ నేతలు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలకు సిర్పూర్ ఖాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించి మోదీ దీర్ఘాయుష్ తో జీవించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్, రవి నాయక్ మాట్లాడుతూ మోదీ దేశానికి నిరంతరం సేవలు అందించాలని మరియు 'వికసిత భారత్' ఆశయం నెరవేరాలని ప్రార్థించారు.ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, మోదీ నాయకత్వంలో దేశానికి స్థిరమైన పాలన లభించడం గర్వకారణమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా మోదీ ఒక సరికొత్త మైలురాయిని చేరుకున్నారని వారు కొనియాడారు...

## రెండు లారీలు ఢీ.. డ్రైవర్ సజీవ దహనం

**నిర్మల్ :** నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే 44 పై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ టైరు పంచర్ కావడంతో రోడ్డుపైన ఆగింది. ఆగి ఉన్న లారీని హైదరాబాద్ కు జొన్నల లోడు తీసుకుని వెళుతున్న మరో లారి ఢీకొంది. ప్రమాదంలో జొన్నల లోడ్డుతో వెళ్తున్న లారీలోమంటలు చెలరేగాయి. లారీ డ్రైవర్ ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన జవారి సింగ్ సజీవ దహనం అయ్యాడు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటన స్థలికి చేరుకుని మంటలను అదుపు చేసారు. లారీలు ఢీకొన్న ప్రమాదాన్ని చూస్తూ పక్కనుంచి అదిలాబాద్ వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న లారీని ఇన్నోవా ఢీకొంది. కారు, డ్రైవర్ కాళ్లు విరిగాయి. భాధితుడిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. .

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న మెదక్

**ఇందిరమ్మ ఇంటి కల సాకారం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం 20, 21వ వార్డుల్లో కొత్త బోర్ల ప్రారంభం ప్రజల అవసరాలే అభివృద్ధికి కొలమానం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 11:** మెదక్ పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వరుస అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా, మరోవైపు 20, 21 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా కొత్త బోర్లను ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుం బాలకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నా యని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. గురువారం 18వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబంతో ఆనందాన్ని పంచుకు న్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 20, 21వ వార్డుల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి కొత్త బోర్ల తవ్వకాలకు చర్యలు చేపట్టారు. ప్రారంభించిన బోర్ల ద్వారా వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా మెరుగుపడు తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నా మని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం, బోర్ల ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపుతున్న ప్రజాప్రతినిధిగా రోహిత్ రావు పేరు తెచ్చుకుంటు న్నారని కొనియాడారు. అభివృద్ధి పథంలో మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సంక్షేమం-అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్,కౌన్సిలర్లు రాజమణి, మన్సురు, శశాంక్, తాహేర్, గౌస్ ఖురేషి, మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ నాయకులు భూపతి రాజ్ బొజ్జ పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానమే పెనుభూతమై... కాల్చి చంపాడు

**హైదరాబాద్ :** భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత కిరాతకంగా ఆమె తలపై తుపాకీతో కాల్చి చంపాడు. ఈ హత్యకు అతడు దాదాపు 8 నెలల కిందటే ప్లాన్ చేశాడు. అందుకోసం ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ప్రత్యేకంగా తుపాకీని కూడా తెప్పించుకున్నాడు. కాల్పులు జరిపి హత్య చేయడానికి గన్ ఫైరింగ్ ప్రాక్టీస్ కూడా చేశాడు. చివరకు బుధవారం తెల్లవారుజామున భార్యపై కాల్పులు జరిపి హత్యచేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మల్కాజిగిరి మారుతీనగర్‌కు చెందిన దామెర అరుణ్‌కుమార్(49) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు 2002లో స్వర్ణలత అనే మహిళతో వివాహమైంది. అయితే 2017లో జరిగిన ఒక ప్రమాదంలో కుమార్తె చనిపోవడం, అంతకుముందే భార్య క్యాన్సర్ బారిన పడటంతో అరుణ్‌కుమార్ తన భార్య సోదరి అయిన నిషారాణి(38)కి దగ్గరయ్యాడు. ఆమెను హోటల్లో ఉంచి తరచుగా వెళ్లి కలుస్తుండేవాడు. ఈ విషయం తెలిసి భార్య స్వర్ణలత భర్తను వదిలేసి ఇంటి నుంచి వెళ్లిపోయింది.ఈ క్రమంలో 2022లో నిషారాణిని యాదగిరిగుట్టలో రెండో వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్ల పాటు వీరి కాపురం బాగానే సాగినప్పటికీ, ఆ తర్వాత నిషారాణిపై అరుణ్‌కుమార్‌కు అనుమానం మొదలైంది. ఆమె ఎప్పుడూ తన బంధువులతో ఫోన్ మాట్లాడుతోందని అనుమానం పెంచుకుని, శారీరకంగా వేధించాడు. భర్త వేధింపులు తట్టుకోలేక ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది.ఎలాగైనా నిషారాణిని హత్య చేయాలని రియల్టర్ అరుణ్‌కుమార్ భావించాడు.. 2025 నవంబరులో తన ఫ్రెండ్ మహమ్మద్ అబ్బు సహాయంతో మీర్ ముజమ్మిల్, సల్మాన్ అనే వ్యక్తులను సంప్రదించాడు. వారి ద్వారా ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ఒక తుపాకీని తెప్పించుకున్నాడు. హైదరాబాద్ శివార్లలో ఆ తుపాకీతో కాల్పులు కూడా ప్రాక్టీస్ చేశాడు. అయితే, మార్చి రెండోవారంలో అంబర్‌పేటలో జరిగిన వాహన తనిఖీల్లో తుపాకీతో సహా పోలీసులకు చిక్కడంతో జైలుకు వెళ్లాడు. భర్త జైలు పాలు కావడంతో నిషారాణి తిరిగి తన పుట్టింటికి వెళ్ళిపోయింది.జైలుకు వెళ్లిన నెల